క్లుప్తంగా

సెల్ టవర్ నిర్మాణం అడ్డగింత

మణుగూరుటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని పీకే-1 సెంటర్‌లో అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానికులు ఆదివారం అడ్డుకున్నారు. ఓపెన్ కాస్ట్, సోలార్ ప్లాంట్, బీటీపీఎస్ వల్ల దుమ్ము, ధూళి, కాలుష్యంతో ప్రజలు ఇప్పటికే నానా ఇబ్బందులు పడుతుండగా.. ఇప్పుడు సెల్ టవర్ అధిక రేడియేషన్ విడుదలవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు టవర్ నిర్మాణాలను అడ్డగించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై స్పందించాల్సిందిగా కోరారు. అయితే సెల్ టవర్ నిర్మాణంపై గతంలోనే స్థానికులు మున్సిపల్ కమిషనర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు.

మున్సిపల్ ఏఈగా ఎంపిక


సందీప్

బూర్గంపాడు: ఇటీవల విడుదలైన అసిస్టెంట్ ఇంజనీర్ పోస్ట్‌ల్లో మండలంలోని ముసలిమడుగు గ్రామానికి చెందిన యువకుడు సత్తా చాటి ఉద్యోగం సాధించాడు. అసిస్టెంట్ ఇంజనీరింగ్ పోస్ట్‌లకు ప్రభుత్వం గత 2022 సంవత్సరంలో నోటిఫికేషన్ విడుదల చేయగా గత 2023 సంవత్సరంలో పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షా ఫలితాలు గత శుక్రవారం విడుదలయ్యాయి. తుది ఫలితాల్లో ముసలమడుగు గ్రామానికి చెందిన తన్నీరు వెంకటేశ్వర్లు, సావిత్రిల కుమారుడు సందీప్ ఉద్యోగం సాధించాడు. మున్సిపల్ శాఖలో ఏఈగా ఎంపికయ్యాడు. త్వరలోనే విధుల్లో చేరనున్నాడు. ఉద్యోగం సాధించడం పట్ల పలువురు అభినందించారు. కాగా.. 2018లో బీటెక్(సివిల్) పూర్తి చేసిన తాను.. ఇంటి వద్దే ఉండి ఆన్‌లైన్ కోచింగ్ తీసుకుని సొంతంగా ప్రిపేర్ అయినట్లు సందీప్ తెలిపారు.

కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా హరి

చండ్రుగొండ: కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మండలంలోని పోకలగూడెం గ్రామానికి చెందిన యువనాయకుడు ఇస్లావత్ హరిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థి దశ నుంచి ఆయన యువజన కాంగ్రెస్ నాయకుడిగా అనంతరం కాంగ్రెస్‌పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతప్రజల సమస్యలపై శ్రమించారు. తనకు పదవి ఇవ్వడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ


పండ్లు పంపిణీ చేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రాధా రుక్మిణి

అశ్వారావుపేట: అశ్వారావుపేట ఏరియా ఆస్పత్రిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించారు. పతాకావిష్కరణ అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధారుక్మిణి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు విజయ్‌కుమార్, నికేష్, ఫార్మాసిస్ట్ సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న మహా ప్రదర్శన


మాదిగ దండోరా జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దమ్మపేట: వెయ్యి గొంతులు-లక్ష డప్పులు అను నినాదంతో ఎస్సీ వర్గీకరణ కోసం హైదరాబాదులో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న మహాప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలిక పోగు కాంతారావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ దండోరా జెండా ఆవిష్కరణ అనంతరం కాంతారావు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఫిబ్రవరి నెల 7 లోపుగా ఎస్సీ వర్గీకరణ చేయని పక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాలు, కళాకారులు, మేధావులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి మాదిగలు అధిక సంఖ్యలో డప్పులతో ఈ కార్యక్రమానికి హాజరై, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొలికపోగు ముసలయ్య, రావూరి వీరయ్య, పుల్లారావు, అశోక్, రవి, ఆనంద్, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

ఊరూవాడ రాజ్యాంగ స్ఫూర్తి

■ ఘనంగా గణతంత్ర దినోత్సవం ■ వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజైన గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో వేడుకలా జరిగిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మువ్వన్నెల జెండాలను ఎగురవేసి సెల్యూట్ చేశారు. భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు, ఆర్మీ జవాన్లను సన్మానించగా.. భరతమాత, ఇతర వేషాలను ధరించిన విద్యార్థులు చూపరులను ఆకట్టుకున్నారు. వక్తలు మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ ఆవిష్యకతను వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగ ఔన్నత్యాన్ని తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్


భద్రాచలంఅర్బన్: భద్రాచలం కోర్టులో జాతీయ జెండా ఆవిష్కరించిన న్యాయమూర్తి శివనాయక్


దుమ్ముగూడెం: త్రివర్ణాల దుస్తుల్లో జెండా పట్టుకుని చిన్నారి సందడి..


భద్రాచలంఅర్బన్: చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేస్తున్న ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్


మణుగూరుటౌన్: జెండా వందనం చేస్తున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐలు


బూర్గంపాడు: తహసీల్దార్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకలు


అశ్వాపురం: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారజల కర్మాగారం జీఎం జగ్గారావు


క్యాంపు కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ


గుండాల: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ ఇమ్మానుయేల్


భద్రాచలం: జెండావిష్కరణలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్


దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న పోలీసులు


మణుగూరురూరల్: ఎఫ్‌డీఓ మక్సూద్ మొహియుద్దీన్, ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో..


అన్నపురెడ్డిపల్లి: జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎంపీడీఓ మహాలక్ష్మి


ములకలపల్లి: తహసీల్దార్ పుల్లారావు ఆధ్వర్యంలో..


మణుగూరుటౌన్: వాసవీక్లబ్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం


కరకగూడెం: జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ కుమార్


అశ్వారావుపేటరూరల్: పెదవాగు ప్రాజెక్ట్ (దమ్మపేట) డిగ్రీ కళాశాలలో..


వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఏడీ హేమంత్‌కుమార్


చర్ల: వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్, అధికారులు, నాయకులు


విభిన్న వేషధారణలో నల్లివారిగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు


చండ్రుగొండ: జాతీయ జెండాకు అభివాదం చేస్తున్న తహసీల్దార్ సంధ్యారాణి


భద్రాచలంటౌన్: లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో జెండా ఆవిష్కరిస్తున్న సంస్థ డైరెక్టర్ మాగంటి


భద్రాచలం: జెండా వందనం చేస్తున్న ఎంఈవో సంగం వెంకటపుల్లయ్య

ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు


లబ్ధిదారులకు రైతు భరోసా పత్రాన్ని అందిస్తున్న అధికారులు

గుండాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మండలంలోని అర్హులైన ప్రతీ ఒక్కరికి అందుతాయని మండల ప్రత్యేక అధికారి కుర్సీద్ అన్నారు. ఆదివారం గుండాల మండలంలోని లింగగూడెం, ఆళ్లపల్లి మండలంలో రాయిపాడు పంచాయతీలో ప్రజాపాలన సంక్షేమ పథకాల ప్రారంభోత్సక కార్యక్రమం నిర్వహించారు. రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ఎంపికైన లబ్ధిదారులకు పత్రాలు ఇస్తున్నామని తెలిపారు. నేటి నుంచి రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలలో భాగంగా లబ్ధిదారుల ఖాతాలో రూ. 6వేల చొప్పున జమ అవుతాయని తెలిపారు. తహసీల్దార్ ఇమ్మానుయేల్, శకుంతల, ఎంపీడీఓలు సత్యనారాయణ, డి.శ్రీను, ఏఓ వెంకటరమణ, ఏఈఓలు రవితేజ, రఘునాథ్, వ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు బుచ్చయ్య, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖదీర్, దారా అశోక్, అతహార్ పాల్గొన్నారు.

ఘనంగా నారీశక్తి దివస్

ములకలపల్లి: మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ (కేజీబీవీ) బాలికల విద్యాలయంలో నారీశక్తి దివస్‌ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘ తెలంగాణా ప్రాంత సహకార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు మాట్లాడారు. గిరిజన స్వతంత్ర్య సమరయోధురాలు రాణి గైడిన్లియు జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. మహిళలు చైతన్యవంతులైన సురక్షిత సమాజాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, విశ్వహిందూ పరిషత్ జిల్లా సామాజిక సమారస్యతా ప్రముఖ్ గొడ్ల రాజు, సంఘ సహకార కార్యదర్శి సోయం నాగమణి, సోయం సుజాత, సోయం రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో విగ్రహాలు ఆవిష్కరణ


మహాత్మాగాంధీ విగ్రహం వద్ద దాతలు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు

అశ్వాపురం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం దాతల సహకారంతో మహాత్మాగాంధీ, వివేకానంద, అంబేడ్కర్, భగత్‌సింగ్, నేతాజీసుభాష్ చంద్రబోస్ విగ్రహాలను ఆదివారం ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాలనర్సయ్య నేతాజీ సుభాష్‌చంద్రబోస్, మాజీ సర్పంచ్ కోడి కృష్ణవేణి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ దంపతులు అంబేడ్కర్ విగ్రహం, న్యాయవాది సింగం శ్రీధర్ భగత్‌సింగ్ విగ్రహం, ఖమ్మంకు చెందిన బత్తుల నర్సింహారావు, స్వరాజ్యలక్ష్మి దంపతులు వివేకానంద విగ్రహం, హైదరాబాద్‌కు చెందిన బొడ్డు ప్రభాకర్, వెన్నెల దంపతులు, కోదాడకు చెందిన గడ్డం నర్సయ్య, అనంతలక్ష్మి దంపతులు మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దాతలు, పాఠశాల సిబ్బంది, స్థానికులు, పూర్వ విద్యార్థులచేత విగ్రహాలు ఆవిష్కరించారు. పాఠశాల పూర్వ విద్యార్థి, మీసేవ కేంద్రం నిర్వాహకుడు శ్రీధర్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు జెండా దిమ్మె నిర్మించారు. తుమ్మల బసవ పున్నయ్య జ్ఞాపకార్థం వారి మనవరాలు అంకిత, నరేష్ దంపతులు పాఠశాలలో రూ.50వేలతో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయగా ఆదివారం ఆవిష్కరించారు. పాఠశాల హెచ్‌ఎం గోపి, మాజీ సర్పంచ్‌లు బాలనర్సయ్య, కోడి కృష్ణవేణి, విగ్రహదాతల కుటుంబసభ్యులు, స్థానికులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఐలయ్యకు నివాళి


చండ్రుగొండ: ఐలయ్య చిత్రపటం ఎదుట నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

చండ్రుగొండ: మండలకేంద్రం చండ్రుగొండలో సీపీఎం సీనియర్ నాయకుడు కాసాని ఐలయ్య చిత్రపటం ఎదుట ఆదివారం నివాళులర్పించారు. ఆయన పార్టీకోసం, పేదప్రజల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటాలు చేశారని నాయకులు శ్లాఘించారు. ఆ పార్టీ నాయకులు పెద్దిని వేణు, ఐలూరి రామిరెడ్డి, కాకసీత, నాగుల్‌మీరా, అబ్దుల్ రహెమాన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం


మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మణుగూరురూరల్: ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డ్ రావడంపై ఎంఆర్‌పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని బాపనకుంటలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి, అవార్డ్ ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము హుస్సేన్, గంగపురి మోహన్‌రావు, కృష్ణ, వెంకన్న, నాగరాజు, సాయికుమార్, సతీష్, గౌతమి, తిరుపమ, వెంకటమహాలక్ష్మి, కళమ్మ, నాగేంద్ర, పద్మ, కనకన్న, రమేష్, మీనా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛ భారత్’లో విద్యార్థులు


దమ్మపేట: రోడ్డు పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న ‘సెయింట్ మేరీస్’ ఉపాధ్యాయులు, విద్యార్థులు

దమ్మపేట: మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెయింట్ మేరీస్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి పాఠశాల నుంచి దమ్మపేట పోలీస్ స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సాజు సెబాస్టియన్ మాట్లాడుతూ... గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. విద్యార్థులకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేసి, పరిశుభ్రతపై తగు రీతిలో అవగాహన కల్పించామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీను, ప్రిస్కిల్లా, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిలబెట్టండి..



జగన్నాథపురం వద్ద నేలను తాకిన సూచిక బోర్డు

ఈ ఫొటో చూసి.. ఇదేంటి రహదారి సూచిక బోర్డును నేల మీద పడుకోబెట్టారేంటి అనుకుంటున్నారా? అలా భావిస్తే మీరు పొరబడినట్లే. ములకలపల్లి మండలంలోని జగన్నాథపురం మెయిన్ సెంటర్‌లో కనిపించిన దృశ్యమిది. ప్రయాణికులకు రహదారి వివరాలు తెలిపేలా పాల్వంచ-మండలపల్లి రహదారి పక్కన ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో ఇనుప పట్టీలతో ఈ బోర్డు నిలబెట్టారు. అయితే గత పది రోజుల క్రితం గుర్తు తెలియని వాహనం బోర్డును ఢీ కొట్టింది. దీంతో ఐరన్ రాడ్లు పూర్తిగా వంగిపోయి, బోర్డు ఇలా నేలా వాలింది. ప్రస్తుతానికి భూమి మీదనే బోర్డు ఉంచారా? అనేలా కనిపిస్తోంది. ప్రధాన రహదారి పక్కనే బోర్డు ఇలా పడి ఉన్నప్పటికీ.. సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా పరిస్థితిని గమనించి వాహనదారుల సౌకర్యార్థం చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

– ములకలపల్లి